
ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి
తవరేగా ఈ జగతికి
జీవన జ్యోతి
నాకూ వచ్చాయి యాభై నాలుగేళ్ళు
నువ్వుండి ఏం లాభం గురూ—
ఒక్క శిష్యుడు లేపోయింతర్వాత


ఆలయాన వెలసిన
ఆ దేవుని రీతే
తవరేగా ఈ జగతికి జీవన జ్యోతి
అహా జీవన జ్యోతి
ఒహో
నేను నీకు ఇంక్రిమెంటిచ్చిన మాట
నిజమేగాని – నేనిటొచ్చినపుడల్లా
ఇలా పాడావంటే – అండమాను దీవికి
పంపేస్తానంతే


హుఁ!
ఆలయాన
వెలసిన ఆ దేవుని
రీతీ

సంపుటి : 16
సంచిక : 8
నవంబరు : 2016

రచన
ఇంటింటిపత్రిక

294

పేజీలు : 100
వెల :
₹ 30/-

ముఖచిత్రం :: తెలుగు తల్లి :: చిత్రకారుడు : బాపు (నవంబరు, 1978)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@హాట్‌మెయిల్.కామ్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శిచండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన : ఆదిమానవుడి పాదయాత్ర - పాలెపు బుచ్చిరాజు 30

'ఋుస్మరణీయం'

పేజీలు : 98

## సీరియల్ రచనలు

మనస్సాక్షి - బీనాదేవి 11
సిగ్గుమాలినవాడు - క్రొవ్విడి లక్ష్మన్న 63

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ - 294
నిర్వహణ : సుధామ 8
ఫేమిలీ ఆల్బమ్ - మల్లాది వెంకట కృష్ణమూర్తి 25
మనలో మనిషి : వల్లంపాటి వెంకట సుబ్బయ్య
- కవన శర్మ 58
సాహితీ వైద్యం - వసుంధర 79
ఉత్తరరచన 91-97

## కథలు

సోక్రటీస్ - ఎలక్ట్రాన్ 35
అమ్మ - సి.వి. శాస్త్రి 40
కథాపీఠం కథ ...
నిన్నటి నిజాయితి - జయంతి ప్రకాశ శర్మ 43
కథాపీఠం కథ ...
నిజం ముంగిట్లో ఓ అబద్ధం
- నారాయణ గరిమెళ్ల 51
భరోసా - కె.వి. రమణరావు 54
ప్రజల మనిషి - తెన్నేటి శ్యామకృష్ణ 75
కథాపీఠం కథ ...
దొరకునా ఇటువంటి సేవ!
- ఆకునూరి మురళీకృష్ణ 85

## కార్టూన్లు

బాపు ... 3
జయదేవ్ ... 2-6

గోపాలకృష్ణ...... అక్కడక్కడక్కడా

వచ్చే సంచికలో కథకులు ..........

ఐ. రాజ్‌మోహన్ : ఎల్. నరేంద్రనాథ్ : నల్ల భూమయ్య తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!

**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

## సంపాదకీయం

23-10-2016న 'ది హిందూ' పత్రికలో మొదటి పేజీలో హెడ్‌లైన్‌గా 'లెటర్స్ ఫ్రమ్ మాల్గుడి - వెన్ ఆర్.కె. నారాయణ్ సాట్ హెల్ప్ విత్ ఎ ఫ్రిజ్' అంటూ ఒక ఆర్టికల్ 'సన్‌డే స్పెషల్' అనే బైలైన్‌తో వెలువడింది. ఆర్.కె. నట్వర్‌సింగ్‌కు రాసిన ఉత్తరాలను 'హిడెన్ ట్రెజర్' పేరిట పరిచయం చేసే వ్యాసం అది. నారాయణ్ న్యూయార్క్‌లో ఉన్నప్పుడు ఒక ఫ్రిజ్ కొనగా దాన్ని ఫిక్స్ చేయడానికి కుదరనప్పుడు నట్వర్‌సింగ్ సహాయం కోరడం ఒకటి. రెండవది తన రెమింగ్‌టన్ టైప్‌రైటర్ పాడైపోయినప్పుడు మరోటి కొనడానికి ఇబ్బంది కలిగి నట్వర్‌సింగ్ టైప్‌రైటర్‌ని అమ్మమని కొనడం. మరోటి తీన్‌మూర్తి భవన్‌లో నారాయణ్ నెహ్రూను కలిసినప్పుడు తీయబడిన ఫోటో కాపీలు మరి కొన్ని కావాలనీ, ఇందిర కూడా ఉన్న ఫోటోలు అయితే మరీ మంచిదనీ అడగడం. నట్వర్‌సింగ్ ఈ కోరికలన్నీ తీర్చడం. ఆ ఉత్తరాలలో చివరిది 1977లో రాసింది. పెండింగ్‌లో ఉన్న తన ప్రాజెక్టుల గురించి ప్రస్తావిస్తూ నారాయణ్ ఇట్ ఈజ్ టైమ్ ఫర్ ఎ *'గ్రేస్‌ఫుల్ రిటైర్‌మెంట్'* అనడం!

ఆర్.కె. నారాయణ్ కాలేజీ రోజుల్నించీ నా అభిమాన రచయిత. ఆయన రచనల తొలి ప్రచురణల కాపీలు ఇప్పటికీ భద్రంగా ఉన్నాయి. అయినా ఈ వ్యాసం నారాయణ్‌గారి సాహితీ విన్యాసాల గురించి కాకపోగా ఫేవర్‌ల గురించి మాత్రమే కావడం, దానికంత ప్రాధాన్యత ఇవ్వబడడం కేవలం ఆ ఉత్తరాలు నట్వర్‌సింగ్‌కి రాయబడి ఉండడమేగాని మరోటి కాదనిపించింది. కేవలం ఈ ఒక్క కారణంతో ఆ వ్యాసానికి అంత ప్రాముఖ్యత ఇవ్వబడడం ఎంతవరకు సముచితం అనిపించింది.

నాకీ సందర్భంలో అనిపించిన విధంగానే బాపుగారి ఉత్తరాలను, బొమ్మలను 'రచన'లో వరుసగా ప్రచురించడం పట్ల కొందరికి అనిపించింది. బాపుగారి ఉత్తరాలలో సింహ భాగం వివిధ విషయాలను స్పృశించినవి. ఇక బొమ్మల విషయానికొస్తే అవన్నీ ఇంతకు ముందెక్కడా ప్రచురింప బడకుండా వ్యక్తుల సంరక్షణలో ఉండిపోయినవి. అలా వ్యక్తుల వద్ద భద్రపరచబడిన వాటిని అందరికీ అందుబాటులోకి తేవడమే వాటి ప్రచురణలోని ఆంతర్యం! అంతే గాని బాపుగారి భావజాలాన్ని వ్యాప్తి చేయడానికో, వారి ముద్రను పాఠకుల మీద రుద్దడానికో మాత్రం కాదని మనవి! నిజానికి ఆయన తెలుగు జాతికి అందించిన సేవల గురించి ఏ విధమైన ప్రచారమూ ఎవరూ పనిగట్టుకుని చేయాల్సిన అవసరం లేదు.

తెలుగు అక్షరం ఉన్నన్నాళ్లూ తెలుగు జాతి నిత్యస్మరణలో బాపు ఉంటారు. ఇది ఎవరూ కాదనలేని నిజం!

చిత్రమేమంటే బాపుగారు మన మధ్య ఉన్నప్పుడు ఆయన చుట్టూ చేరి చిడతలు పట్టుకుని గొంతులు (చూ॥ 3వ పేజీ) వేసిన కొందరు ప్రముఖులకు కూడా ఇలా బాపుగారి 'హిడెన్ ట్రెజర్' ప్రచురణ పట్ల విముఖత ఉండడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అలాంటి వారికి ఆ విషయం అక్షరీకరించడానికి ధైర్యం లేదు... కేవలం ఫోన్‌లో చెబుతారు తప్ప! ఆ బెరుకు ఎందుకో మరి!

బాపుగారు మన మధ్యలేరన్నమాటను ఇప్పుడే మొదటి

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

సారి వాడడం జరిగింది. ప్రతి సంచిక లోనూ వారి అప్రకటిత ఉత్తరాలనూ, బొమ్మలనూ ప్రచురించడం ఆయనకు నెల నెలా నివాళి ఇవ్వడానికి కానేకాదు. వాటిని చదివి, చూసి ఆనందించడానికి మాత్రమే!

ఈ మాటలు రాస్తున్నప్పుడే జయదేవ్ గారి నుంచి కొన్ని కార్టూన్‌లు అందేయి. అందులో మొదటిది అలనాడెప్పుడో బాపు బెజవాడ గుంతల మీద వేసిన కార్టూన్‌కి ఎక్సెటెన్‌షన్... అమరావతి నేపథ్యంలో బాపురమణల కామెంట్స్‌తో.




అదీ తెలుగువారి మీద బాపు ముద్ర! ఆ ముద్ర ముద్రే! 'రచన'లో మా ముద్ర తగ్గినా పర్లేదు. బాపు ముద్ర డామినేట్ చేయడం అంటే అది 'రచన'కు గౌరవప్రదమనే భావిస్తాము.

✪ ✪ ✪

'రచన' పాతికేళ్ల ప్రస్థానంలో ఇది చివరి సంచిక. ప్రారంభంలో చాలామంది వెనక్కి లాగినప్పుడు 'ఓ పాతికేళ్లు నడపలేకపోతానా' అనంటూండేవాడిని. చివరికది సాకార మైంది. ఇప్పటి నా వయసూ, 'రచన' వయసూ కలిపితే 98 ఏళ్లు. వచ్చే నవంబరుకు నూరేళ్లు! అయినా ఇప్పుడున్న శారీరక, మానసిక దారుఢ్యంతో మరో ఐదారేళ్లయినా 'రచన'ను కొనసాగించగలనేమోనని అనుమానం! చూదాం!

ప్రారంభ సంచికలో ఆత్మీయ మిత్రుడు వివిన మూర్తి అంటాడు గదా – మీ శ్రమ ఫలించాలని ఆశిస్తున్నాను. *'రచన'ను విజయవంతం చేసేందుకు రాసయినా, రాయ కయినా సాయం చేసేందుకు సదా సిద్ధంగా ఉండే...*

అన్నట్లుగానే ప్రతీ ఏడాదీ కనీసం ఒక్క కథైనా పంపి సహకరించారు. ఈ యేడాది మాత్రం కథ పంపకుండా సహకరించారు. తన లాగానే చంద్ర కూడా అంటుండే వాడు. అన్నట్లుగానే విపరీతంగా బొమ్మలు వేసి సహకరిం చిన రోజులున్నాయి. గత రెండేళ్లుగా బొమ్మలు వేయకుండా సహకరిస్తున్నాడు. సహకారం ఏ రకంగా ఉన్నా చంద్ర నా కత్యంత శ్రేయోభిలాషి!

ప్రారంభ సంచికలో మరో ఉత్తరంలో – హైదరాబాదు నుంచి పురాణంగారు రాస్తూ, *'సంతోషం... నా సహాయం ఎప్పుడూ వుంటుంది'* అన్నారు. అన్నట్లుగానే 'రచన'కు రచనలు అందించారు. మరో పత్రికకు సంపాదకుడు అయి ఉండీ ఆయనలా సహకారమందించడం విశేషమే! ఆయన అందించిన సహకారం గురించి రాబోయే 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'లో తెలుసుకో వీలుంటుంది. అందుకు కారణం ఆయనకు నా మీద ఉన్న వ్యక్తిగత అభిమానం కారణమనుకుంటాను. అలాంటి అభిమానం కారణంగానే రచయితలూ, చిత్రకారులూ, కార్టూనిస్టులూ ఇనేళ్లుగా ఎలాంటి పారితోషికాలూ ఆశించకుండా 'రచన'కు వెన్ను దన్నుగా నిలిచారు. ఇలా అందరి సహాయసహకారా లతో 'రచన' ఇన్నేళ్లుగా నడక సాగిస్తూ వస్తోందన్నది సత్యదూరం కాదు! ఇందుకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు!

ప్రతీ నెలా సకాలంలో 'రచన' ముద్రించి అందిస్తున్న 'చరిత' సుబ్బయ్యగారికి అనేకానేక కృతజ్ఞతలు!

ఈ పాతికేళ్ల ప్రస్థానంలో కాళీపట్నం రామారావుగారి 'సంకల్పం': ముళ్లపూడివారి 'శృంగార శాఖా చంక్రమణం': శ్రీరమణగారి 'మిథునం' వంటి ఊహాతీత రచనలెన్నో ప్రచురించగలిగే అవకాశం రావడం 'రచన' చేసుకున్న సుకృతం!

ప్రారంభ సంచికలో దర్శనమిచ్చిన పేర్లలో ఈ సంచికలో ఎన్ని ఉన్నాయని చూసినప్పుడు కనిపించిన పేర్లు :

బాపు : జయదేవ్ : వివిన మూర్తి : పురాణం సుబ్రహ్మణ్య శర్మ : గోపీ : కిరణ్‌ప్రభ : కరుణాకర్ : మల్లాది వెంకట కృష్ణమూర్తి : బాలి : కవన శర్మ : వసుంధర : పి.వి. శేషా రత్నం : చంద్ర : కోడూరి శ్రీరామమూర్తి : యండమూరి వీరేంద్రనాథ్ : జలంధర : బాబు.

గత పాతికేళ్లుగా ప్రతీ సంచికలో గతి తప్పకుండా కన పడిన పేరు 'వసుంధర'! వారికి కృతజ్ఞతలు చెప్పడం మా వెన్ను మేమే తట్టుకున్నట్లవుతుంది. అంతే!

వచ్చే సంచిక నుంచీ 26వ ఏట అడుగు పెడదాం!

శాయి

294

# 'రచన' రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్ధన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"**
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

# చాలా ఏళ్ల తర్వాత సరికొత్త శీర్షిక!



## ఫేమిలీ ఆల్బం

మల్లాది వెంకటకృష్ణమూర్తి

సగటు మధ్యతరగతి తెలుగు వారి కుటుంబాల్లో జరిగే అనేక సంఘటనలని మీరు ఈ శీర్షికలో చదువుతారు.

అవన్నీ మీ జీవితాల్లో ఈ పాటికే జరిగి ఉండచ్చు. లేదా ముందు ముందు జరగచ్చు.

వాటిలో కొన్ని ఆర్ద్రంగా, కొన్ని హాస్యంగా, కొన్ని సెంటిమెంటల్‌గా, కొన్ని ఆలోచించేవిగా ఉంటాయి.

ఏతావాతా ఇవన్నీ దాదాపు మీ జీవిత పరిధికి చెందినవే!

మీ గురించే ఇంకెవరో రాసింది చదువుతున్నారని మీకు బహుశ అనిపించక మానదు.

– రచయిత

# నాన్నకి నేనంటే ఇష్టం

**డాడ్!**

ఎ సన్స్ ఫస్ట్ హీరో!

ఎ డాటర్స్ ఫస్ట్ లవ్!

మా నాన్న జ్యోతిష్య పండితుడు. ఆయన ప్రాక్టీస్ ఎక్కువగా బాంబేలో ఉండేది. అందుచేత బెజవాడలో ఉండే మాకు ఆయన ఎక్కువ కాలం దూరంగా ఉండేవారు. మా నాన్న వచ్చే ముందు ఫలానా రోజుకి వస్తున్నానని మా అమ్మకి ఉత్తరం వచ్చేది. ఆ రోజు పొద్దున్నే లేచి, మేమంతా స్నానాలు చేసి మా నాన్న వచ్చే సమయానికి సిద్ధంగా ఉండేవాళ్ళం. నాన్న ప్రతీసారి తప్పనిసరిగా ఓ రాజస్థాన్ స్వీట్స్ పేకట్‌ని తెచ్చేవారు. మేమంటే ఇష్టం కాబట్టి అనుకునేవాళ్ళం. ఆ అట్టపెట్టెలో అనేక రకాల నార్త్ ఇండియన్ స్వీట్లు ఉండేవి. మా అమ్మ చుట్టూ మేం అర్ధచంద్రాకారంలో కూర్చుంటే, ఆవిడ ఒక్కో స్వీట్‌ని తుంచి మా అందరికీ సమానంగా పంచేది. ఏది ఎక్కువ బావుంది, ఏది బాగాలేదు అని చెప్పుకుంటూ తినేవాళ్ళం. ఒక్కోసారి మాలో మేం వాటిని ఎక్స్ఛేంజ్ కూడా చేసుకునే వాళ్ళం.

"అందరికీ సమానంగా పంచావా?" – మా నాన్న మా అమ్మని అడిగేవారు.

ఈ రోజుల్లో ఆ నార్త్ ఇండియన్ స్వీట్స్ అమ్మే దుకాణాలు అంతటా వచ్చాయి. కాని 1960లలో విజయవాడలో రవిస్ కాలువ పక్కన రోడ్‌ని మూసేస్తూ అడ్డంగా ఉన్న బందరు లడ్డు దుకాణంలో మన రాష్ట్రానికి చెందిన స్వీట్లు తప్ప, రసగుల్లా, కలాకండ్, సోన్‌పాపిడి లాంటి నార్త్ ఇండియన్ స్వీట్లు అమ్మేవాళ్ళు కాదు. పాలకోవా కూడా వారి దూద్ పేడాలా ఉండేది కాదు.

✪ ✪ ✪

17 ఆగస్ట్, 1987లో తెల్లవారురఝామున మా నాన్నగారు పోయారని ఫోన్ వస్తే వెంటనే బయలుదేరి వెళ్ళాను. అంత్యక్రియలు, ఇతర కార్యక్రమాలు సజావుగా సాగాయి. అన్ని కార్యక్రమాలు ముగిసిన పన్నెండో రోజు సంధ్యాసమయంలో మేమంతా మా నాన్న గురించి మాట్లాడుకోసాగాం.

మా అక్క శ్యామల ఓ షాకింగ్ స్టేట్‌మెంట్‌ని చెప్పింది.

"అందరికన్నా నాన్నకి నేనంటే ఇష్టం"

ఆ మాటలు వినగానే నాకు ఆశ్చర్యమేసింది. మా నాన్నకి అంతదాకా నేను అంటే ఇష్టమనే భావనలో ఉన్నాను. ఇంకో అక్క ప్రమీల నవ్వి చెప్పింది.

"నువ్వు చెప్పింది తప్పు. నాన్నకి నేనంటేనే ఇష్టం"

మా నాన్న ఎక్కువగా ఉండే బాంబేలోనే ప్రమీల కూడా

# ఉత్తర రచన




*(సెప్టెంబరు నెల సంచికలోని సంపాదకీయం... హైదరాబాదు నుంచి శ్రీ దేవ్రాజు వేంకట నరసింహారావుగారు పజిల్ పంపుతూ కవరు మీద ఇలా రాశారు. ఏమో... రాబోయే రోజుల్లో ఇలాగే రాయాల్సివస్తుందేమో! – సం॥)*

నమస్తే! 'రచన' రజతోత్సవ వేడుకలలో పాలు పంచుకోవటం చాలా సంతోషంగా ఉంది.

తొలుత చందమామ, యువ (ముఖ్యంగా దీపావళి సంచికలు), వపాగారి బొమ్మలు, భానుమతిగారి పాటలుతో ప్రారంభించి, ఆంధ్రపత్రిక, ప్రభ వార పత్రికలు, ఆ తరువాత ఎమెస్కో ఇంటింటా గ్రంధాలయం చూసిన నా చిన్నతం నా అదృష్టం. ఈ మధురపానంలో మా బామ్మ చాలా పెద్ద పాత్ర వహించారు. నేను 9, 10 తరగతులకు వచ్చేసరికి మా నాన్నగారు, డా. అయ్యగారి వెంకట రాజేశ్వర ప్రసాదరావుగారు, బుడుగు వ్రాసింది ముళ్ళపూడి అని, బొమ్మలు వేసేది బాపు అని, భానుమతి చాలా వరకు పాడింది కర్ణాట సంగీతమని, మద్రాస్‌లో రంగారావుగారనే ఆయన దగ్గర చాలా సంగీతం ఉందని, *'ఓలమ్మి తిక్కరేగిందా'* నుంచి *'ఓంకార నాదానుసంధానమౌ గానమే శంకరాభరణమూ'* వరకు వేటూరిగారు వ్రాస్తారని, ఆయన కథలు కూడా వ్రాసారని, అసలు ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎందుకు, ఏమి వ్రాస్తారో సోదాహరణంగా విశదీకరించారు. శాస్త్రిగారి నుంచి షెల్లీ వరకు, ప్రాచ్యం నుంచి పాశ్చాత్యం వరకు, ప్రాచీనం నుంచి నవీనం వరకు అమృతధార రుచి చూపించారు.

పట్టా పుచ్చుకుని, డాక్టర్‌గారి అబ్బాయికి సెలవిచ్చి, నా దంటూ జీవితం ప్రారంభించే సమయం ఆసన్నం అయ్యేసరికి, అంత విస్తార సాహిత్యంలో సూక్షంలో మోక్షం గహించాల్సి వచ్చిన తరుణంలో నా చిరకాల మిత్రుడు డా॥ వక్కలంక భానుకుమార్ (వీడి మేనమామ వీడికి పరిచయం చేస్తే) నాకు 'రచన' ప్రారంభ సంచిక పరిచయం చేసాడు. వీడు అప్పట్లో ఒక ఉత్తరం వాస్తే శాయిగారు దాన్ని ప్రచురించి కొన్ని విలువైన పుస్తకాలు బహూకరించారు. 1991 నుంచి, చూస్తూ ఉండగానే గడిచిపోయిన ఈ పాతిక సంవత్సరాలలో, ప్రవాసంలో ఉన్న నాకు భాషని (మా పితామహులు తెలుగు పండితులు), సాహిత్యాన్ని, వాటి మీద నా మమకారాన్ని ఓ వాసి పెంచుతూ నాలో ఓ భాగం అయిపోయింది 'రచన'. ఎప్పుడైనా తపాలాశాఖ వారి పుణ్యమా అని ఆలస్యం అయితే శాయిగారిని కంగారు పెట్టేసి ఇంకో ప్రతి తెప్పించుకుంటాను. అనగనగా ఒక మంచి కథ, కథాపీఠం కథలు నాకు చాలా ఇష్టం. కవన శర్మగారు, వసుంధర దంపతులు... ఇంకా ఎందర్నో పరిచయం చేసింది ఈ పత్రిక. ఈ విధంగా మా నాన్నగారితో సావాసం చేస్తూనే ఉన్నట్టు ఉంది. ఇంకో పాతికేళ్ళు, ఆ తరువాత ఇంకో పాతికేళ్ళు, అలా తెలుగు సాహిత్యంలో అంతర్వాహిని అవ్వాలని మనసారా కోరుకుంటూ...

కథారచయితల క్లుప్త పరిచయాన్ని కూడా ప్రచురిస్తే బావుంటుందేమో అని చిన్న సూచన.

*– డా॥ అయ్యగారి రామకళ్యాణ్ (తిరుచిరాపల్లి)*

'రచన' ప్రారంభ సంచిక నుండి, నేటి వరకు క్రమం తప్పకుండ ఓ చందాదారుడుగానే, కాకుండా... ఓ ప్రత్యేక అభిమానిగా పాతికేళ్ళ మీ కృషికి... నా వంతు ఉడత సహాయంగా... ఓ 1116/– రూ. పంపుతున్నాను. స్వీకరించండి. తప్పకుండ... ఆ పత్రిక... పది తరాల పాటు... పదిల పరుచుకోవల్సిన అవసరం ఉంది. గతంలో ఉన్న *'భారతి'* వంటి పత్రికలు పదిలపరుచుకోలేకపోయా. అలాంటి విషయాన్ని మీరు ఆలోచించి... ఓ మంచి ప్రయత్నం చేస్తున్నారు. అభినందనలు. అలాగే... 'రచన'లో నా కథ వచ్చింది... అని గర్వంగా చెప్పుకునే టట్టు, మీ స్థాయి పెరిగినా... ఇంకా నిరాండబరంగా... నిజాయితీగా... కష్టాలతో పత్రికని తీర్చిదిద్దుతూ...నడుపుతున్నందులకు అభినందనలు. నా కథలని ప్రచురించి... నన్నో రచయితగా నిలబెట్టినందులకు... నమస్కారం.

*– జయంతి ప్రకాశ శర్మ (విశాఖపట్టణం)*

అభినందనలు... రజతోత్సవ సంచిక తేనున్నందుకు. నా తరఫున రూ. 5116/–లకు డి.డి. పంపుతున్నాను. స్వీకరించగలరు. జులై, 1997 (సం. నం. 54) – విజయవాడ రైల్వే స్టేషన్‌లో కొన్నది మొదలు, చిత్తూరు, సూళ్ళూరుపేట, తిరుపతి, మార్కాపురం, శ్రీనగరు (జమ్ము & కాశ్మీర్), నిజామాబాద్, గుంటూరు – ఇప్పుడు విజయవాడ వరకు 'రచన'తో అనుబంధం కొనసాగుతోంది.

చందా గడువు పూర్తి కావస్తోంది – 297/298 సంచిక వరకూ ఉన్నట్టుంది. దాదాపు గత ఏడాదిగా రెండేసి కాపీలు వస్తున్నాయి. ఆపమని రాశాను. కానీ ఆగలేదు. మరో రచనాభిమానికి రెండో కాపీ ఇస్తున్నాను. నాలుగేళ్ళ చందా పొడిగింపును రూ. 1400/–లకి మరో డి.డి. కూడా పంపుతు న్నాను, ఇందు వెంబడి.

తొలినాళ్ళలో సక్రమంగా రాని 'రచన' గురించి నేను రాసిన కార్డులోని, వాక్యాలు *'2000 సంవత్సరపు ఫిబ్రవరి – నూతన సహస్రాబ్ది + జన్మదిన ప్రతిష్టాత్మక ప్రత్యేక సంచిక'* సంపాద కీయంలో చోటుచేసుకోవడం – ఓ గొప్ప జ్ఞాపకం!

పోతే, రాష్ట్రాంతరంలో ఉండడం మూలాన పోస్టలు వారి చలువ వల్ల గల్లంతైన సంచికలు (నా దగ్గర లేనివి) సంఖ్యలు 170, 172, 173, 176, 180, 182, 184, 187, 193, 194, 200, 205, 213, 218, 226.

వీలుంటే, వాటి కాపీలుంటే – ఇంకా జూలై 1997 ముందువీ. తర్వాత తీసుకొంటాను. తగు మూల్యం చెల్లించి త్వరలో (ఎన్నున్నాయో తెలియపరచగలిగితే).

ఇక, హైదరాబాద్‌లో మిమ్మల్ని మూడుసార్లు కలవడం... రెండుసార్లు కార్యాలయంలో (దట్టమైన పొగల మధ్య), ఓసారి ఇంట్లో – చందా చెల్లించడానికి నేరుగా, ఆ సమయంలో మీతో పరిచయం, సంభాషణలు మీరిచ్చిన శారద (నటరాజన్) – తెనాలి – పుస్తకం – కూడా గుర్తుంచుకోదగ్గ జ్ఞాపకాలే!

రజతోత్సవ సంచిక కోసం ఎదురు చూస్తూ...

*– మురళీమోహన్. కె (విజయవాడ)*

## మనసులో మాట

అది 1994వ సంవత్సరం. మేము కాకినాడ నుంచి విజయ వాడ వచ్చాం. ఒకరోజు పత్రికలు అమ్మే షాపులో 'రచన' చూశాను. వార మాస పత్రికలతో బాటు 'రచన' కూడా కొనడం మొదలు పెట్టాను. పత్రికలో ఏదో ఒక ప్రత్యేకత కనబడింది. అలా ఎప్పటి నుంచో చదివే అలవాటు కథలు రాయాలనే ఆలోచనకు కారణం అయింది. *'సెలయేరులో అల...'* అనే కథ రాసి 'రచన'కు పంపించాను. శాయిగారికీ, రాజగోపాల్ గారికీ నచ్చడం, ప్రచురితం కావడం జరిగింది. 2000 సంవత్స రంలో హైదరాబాద్‌కి షిఫ్ట్ అయ్యాక ఇలా షాపులో కొనడం బదులు జీవిత చందా కట్టేస్తే బాగుంటుందని తోచి 'రచన' ఆఫీస్‌కి వెళ్ళాను. శాయిగారి పరిచయం అయింది. అలా రచయిత్రిగా నాకు గుర్తింపు తెచ్చిన 'రచన'కు 25 సంవత్సరాలు పూర్తి కావడం ఎంతో సంతోషం కలుగుతోంది. పాఠకుల నుంచి అభిప్రాయసేకరణ కోరుతూ మీరు ప్రచురించిన నోట్ చూశాక నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. అప్పుడప్పుడు ఇది చాలా అవసరం. పత్రికా స్థాపకులు, అధిపతులూ మీరే అయినా పత్రికను నిలబెట్టే భాగస్వామ్యం పాఠకులది కూడా కనుక ఈ ఆలోచన చాలా బాగుంది. రచయితల పట్ల మీ విధానంలో ఎలాంటి లోపమూ లేదు. అసంతృప్తీ లేదు. పాత పత్రికల నుంచి వచ్చే పునర్ముద్రణ గురించి నేనంతగా గమనించలేదు. అది తప్పుగా తోచలేదు. కథ నచ్చితే చదవడం లేకుంటే వదిలేయడం చేశాను. మళ్ళీ చదవడం ఎందుకు దండగ... అని మాత్రం అనుకోలేదు.

నిర్మొహమాటంగానూ, శ్రేయస్సు కోరే వ్యక్తిగానూ చెప్పా లంటే సంస్మరణల విషయంలో చాలా ఇబ్బంది, అసంతృప్తీ కలిగిన మాట నిజం. ఒక చిన్న కాలంతో సరిపెడితే అదేమీ అగౌరవం కాదు. వారికి లోటూ రాదు. ఒక ప్రముఖ వ్యక్తి ఇక లేరు అనే విషయం సృష్టిలో జరిగే ఒక సంఘటన. అంతే తప్ప అది జరగరానిది కాదు. ఎవరికీ జరగ నిదీ కాదు. అందులోనూ సంవత్సరం పాటు బాపు ఉత్తరాలను ప్రచురిం చడం చాలా విసుగును కలిగించింది. దురదృష్టవశాత్తు ఆ సంవత్సరమే నేను నా సోదరులు ఇద్దరికి బహుమానంగా 2 సంవత్సరాలు చందా కట్టినందుకు వాళ్ళు, నేను కూడా విచారించవలసిన పరిస్థితి ఏర్పడింది. మనం నచ్చిన వ్యక్తులను గౌరవిస్తాం. చనిపోతే సంతాపం తెలియజేస్తాం. పుట్టిన రోజున తల్చుకుంటూ ఉంటాం. ప్రతీరోజూ విచారించలేం. అదే పనిగా మిగిలిన పన్లు మానేసి అదే ధ్యాసలో ఉండనూలేం. కుటుంబీకు లకే అది సాధ్యం కానిది. ఈ రోజుల్లో పత్రికలు కొనేవారూ, చదివేవారూ కూడా తగ్గారు. ఇష్టం ఉన్నవారు, పుస్తక పఠనం అంటే ప్రాణంగా భావించేవారు, ఈ సంస్మరణల ధాటికి తట్టుకో లేరు. ఇదొక్కటే పెద్ద అయిష్టం కలిగించింది. ఇక మరే విషయం లోనూ లోపాలు అనిపించలేదు.

శాయిగారూ పత్రికను నడపటంలో ఎన్నో కష్ట నిష్టూరాలు తప్పవు. వాటిని భరిస్తూ కొనసాగిస్తున్న మీ చిత్తశుద్ధికి అభి నందనలు. అక్షరాలు పెద్ద ప్రింట్‌లో ఉండటం, ముఖచిత్రం కట్టిపడవేసేంత గొప్పగా ఉండటం కారణంగా ఈ పత్రిక స్థానం సుస్థిరం. కాలాన్ని బట్టి మరికొన్ని మార్పులు చేయవచ్చుకానీ అది కష్టతరమైంది. ఈ మాత్రంగా నడిపిస్తున్నారంటే మీ గొప్పతనమే అనడంలో సందేహం లేదు. ఎందరో శ్రేయోభిలా షులు, మిత్రులు మీకు సహకరించడం కూడా విశేషమే! రాబోయే ప్రత్యేక సంచికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే మీ ఆశయం తప్పక సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ 'రచన'కు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ప్రతీ ఏడూ ఇలాగే చక్కని పుట్టిన రోజులెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ...

*– ఎ. అన్నపూర్ణ (హైదరాబాదు)*

ఈ అక్టోబరు నెలతో (2016) నా చందా గడువు పూర్తవు

తుంది. తిరిగి 24 నెలలు చందా నిమిత్తం రూ. 700/– దానితోపాటు *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంచిక'* నిమిత్తం రూ. 1,116/–లు ఈ ఉత్తరంతో పంపుతున్నాను. దయచేసి స్వీకరించగలరు.

ఈ సందర్భంలో ఒక విషయం చెప్పటానికి గర్వపడుతున్నాను. కథకులుగా మీరు తెలుసు. మీరు, రావిశాస్త్రిగారు, కవనశర్మగారు వంటి హేమాహేమీలతో ఒక పత్రిక వస్తోందంటే చాలా ఉత్సాహపడిపోయాను. మొదటి సంచిక నుంచే తెప్పించుకోవాలని చందా కట్టేశాను. ఈ పాతికేళ్ళలో కారణాంతరాల వలన గాని, మర్చిపోవటం చేతగాని చందా కట్టడం ఒక నెల ఆలస్యం చేశానేమోగాని, ఒక్క సంచిక కూడా మిస్ కాలేదు. అది నాకు చాలా ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది. అంతేకాదు, విలువలు నిలబెట్టటం ఆనందదాయకం. పత్రికను ఇంత దూరం తెచ్చినందుకు మీకు అభినందనలు. పత్రిక నిర్వహణలో మీ కష్టాలు మీవి... చదవటంలో మా ఆనందం మాది. ఇందుకు కూడా మీకు హేట్సాఫ్! ఈ మా ఆనందం ఇలాగే కొనసాగాలని మా ఆకాంక్ష.

– *డి. విద్యేశ్వరి (హైదరాబాదు)*

ఇందులో 'రచన' ~~వజ్రోత్సవ~~ రజతోత్సవ సంచికకు ఉడుతాభక్తిగా ఒక చిన్న మొత్తం చెక్కుద్వారా పంపుతున్నాను. స్వీకరించండి. అందినట్లు తెలుపగలరు.

– *కోడూరి శ్రీరామమూర్తి (రాజమండ్రి)*

*పి.యస్. : 'రజతోత్సవ సంచిక' అని రాయడానికి బదులు 'వజ్రోత్సవ' అని పొరబాటున రాసి కొట్టేశాను. 'రచన' 'వజ్రోత్సవ' సంచిక కూడా వెలువడాలనే నా మనసులోని ఆకాంక్షను అది తెలుపుతుంది. శుభాకాంక్షలతో...*

*('శతమానంభవతి... శతాయుష్మాన్‌భవ' అన్నది పెద్దలు పిన్నల మీది మమకారంతో ఆశీర్వదించడం. నిజంగా శతవర్షాలు గడపడం అరుదు అన్నది అందరికీ తెలిసినదే! సంస్థలు నడిపిన పత్రికలు కొన్ని వజ్రోత్సవాలు జరుపుకున్నాయి కానీ, వ్యక్తులు నడిపిన పత్రికలు వజ్రోత్సవం దాపులకు చేరడం అసాధ్యం అన్నది మీరెరుగనిది కాదుగదా! అందుకు 'రచన' కూడా మినహాయింపు కాబోదు అన్నది జీర్ణించుకోవలసిన విషయం! అయినా 'రచన' పట్ల మీకున్న అభిమానానికి మీ ఆకాంక్ష పరాకాష్ట! కృతజ్ఞతలు! – సం॥)*

అనేకానేక నమస్కారములతో రచనాభిమాని వ్రాయునది. 1993 నుంచి విడవకుండా కొని, చందా కట్టి 'రచన'ను చదువుతున్నాను. 'రచన' పత్రిక అంటే నాకు ప్రాణం. 'రచన'ను ఆర్థిక ఇబ్బందులతో ఎప్పుడైనా ఆపేస్తారమోనని నాకు లోలోపల ఒక భయం ఉంటుంది. కానీ నా భయం అనవసరమని మీరు ఎప్పటికప్పుడు నిరూపిస్తున్నారు.

ఈ అక్టోబరు సంచికలో *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'* గురించి చదివితే సంక్రాంతి నిజమైన సాహితీపరంగా పెద్ద పండుగ అనిపించి ఎప్పుడెప్పుడు సంచిక అందుకుంటామా అని చాలా ఉత్కంఠగా ఉంది.

నిజంగా మీకు రచనాభిమానులందరి తరఫునా వేన వేల కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను – ఈ వయస్సులో, ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లోనూ (అంటే పోస్టల్ వారు కల్పించే ఇబ్బందులతో సహా) 'రచన' పత్రికను నిరంతరాయంగా వెలువరిస్తున్నందుకు...

నా వ్యక్తిగత గ్రంథాలయంలో సింహభాగం 'రచన'లే ఆక్రమించాయంటే అతిశయోక్తి కాదు. వాటిని చూసుకుంటున్నప్పుడు మనసు ఎంత నిండుగా, ఆనందంగా ఉంటుందో చెప్పలేను. 'రచన' పత్రిక మాత్రం ఎవరికైనా ఎరువివ్వాలంటే చాలా భయం భయంగా ఉంటుంది. వనిత, విత్తం, పుస్తకం పరహస్తగతం గతః అన్నట్టు అవుతుందేమోనని భయం.

*'కొండంత దేమునికి కొండంత పత్రి'* అన్నట్లు కొండంత 'రచన'కు కొండంత సహాయం చేయలేను కాని చంద్రునికో నూలు పోగు అన్నట్లు నా వంతుగా 1,116/– మాత్రం ప్రస్తుతం పంపగలను. మరల పరిస్థితులు అనుకూలిస్తే మరల మరి కొంత. ఇందులో నా స్వార్థం కూడా కొంత ఉందని ఒప్పుకుని తీరాలి – ఆ విధంగా రజతోత్సవ సంచిక స్వంతం చేసుకోగలనని.

'రచన' రజతోత్సవ సంచికలో చోటుచేసుకోబోయే శీర్షికలు, కథలు... వీటి వివరం చదువుతుంటేనే నోరూరుతుంటే భగవంతుని ఆశీస్సులతో ఆ సంచిక నిరాటంకంగా, సర్వాంగ సుందరంగా, సంక్రాంతి కానుకగా వెలువడుతుందని ఎదురు చూస్తూ, వెలువరించడంలో మీకు ఏ విధమైన ఇబ్బందులు ఎదురు కాకూడదని భగవంతుని ప్రార్థిస్తూ, మీకు మెండుగా, దండిగా, ఆర్థిక సహకారం రచనాభిమానులందరి దగ్గరి నుండి అందాలని మనసారా ఆశిస్తూ ఈ ఉత్తరంలో పాటు 1,116కి చెక్ పంపిస్తూ...

మీ రచనాభిమాని (శాశ్వత)

– *దంటు జగదీశ్వరి (ఏలూరు)*

*పి. యస్. : నేను నా చందా పొడిగిస్తూ పంపిన చందా ఈ ఉడతాసాయం చేస్తున్న చెక్ ఆనర్ అయిందో, లేదో తెలియజేయమని ప్రార్థిస్తున్నాను. ఏదైనా సమస్య వస్తే ఆ కన్సర్డ్ బ్యాంక్‌కి వెళ్ళి విషయం తెలుసుకుంటాను.*

నా పాత చందా 287తో అయిపోయింది. కాని ఇంతవరకు చందా పొడిగించకుండా ఉండేందుకు 'రచన' పత్రికపై *'మీ ముద్ర'* తక్కువైపోయి, వేరెవరిదో ముద్ర ఎక్కువగా ఉండటంతో, చికాకు, విసుగు చెంది చందా కొనసాగిద్దామా, మానివేద్దామా

*18 ఏళ్ల క్రితం 'రచన'లో ప్రచురింపబడిన 'మిథునం' కథ!*
*అంతకు ముందు 30 ఏళ్లలో ఏ ఒక్క కథకూ దక్కని యోగం 'మిథునం' కథకి దక్కింది. అప్పటి నుంచి ఇప్పటి దాకా కూడా మరే కథకూ అలాంటి యోగం పట్టలేదు. ఇది చరిత్ర చెప్పిన సత్యం! ఈ కథ ప్రచురణకు ముందు రచయిత శ్రీ శ్రీరమణగారి నుంచి అందుకున్న ఉత్తరం 'మౌనమె నీ భాషా...' అన్న చందాన మాటలకందని భావాలెన్నింటినో తెలియజెప్పింది. అందుకే ఈ రజతోత్సవ సమయంలో గుర్తొచ్చింది!*
*– శాయి*

అని గుంజాటనపడి, మీరు 'రచన'లో లోపాలుంటే చెప్పమనటంలో ఆ విషయం వ్రాస్తూ చందా పొడిగిస్తున్నాను.

ఏ ఒక్క రచయితకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, ఎక్కువ పేజీలు వారి భావజాల వ్యాప్తికి అప్పగించవచ్చు. *('అప్పగించవద్దు' అన రాయాలనుకుని 'అప్పగించవచ్చు' అని రాశారా? – సం॥)* నా అభిప్రాయం అర్థమైందనుకుంటాను. మీ ఇష్టాలకు, మీ సంపాదకవర్గ ఇష్టాలకు కాక పాఠకుల అభిరుచిని పెంచే రచనలు ప్రచురించండి.

నేను 2166కు చెక్ పంపుతున్నాను. అందులో రూ. 1050/–లు చందాకు, మిగిలిన రూ. 1,116/- రచన రజతోత్సవ సంచికకు.

మేము కూడా 1991 నుండి 'రచన' పాఠకులమే! అభినందనలతో...

– కూచిభొట్ల శివ కామేశ్వరరావు
(కాకినాడ)

*(గుంభనగా రాసిన మీ అభిప్రాయం బాగా అర్థమైంది. మీలానే మరికొందరు కూడా తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సంచిక సంపాదకీయంలో మా అభిప్రాయం మీకు అవగతం కాగలదని అనుకుంటున్నాము. – సం॥)*



28-11-97

శ్రీ రచన శాయి గారికి,

నమస్కారాలు.
మీరు ప్రేమాభిమానాలతో రాసిన ఉత్తరం అందింది. ఎంత ఆనందం పొందానో అక్షరాలలో చెప్పలేను.
తన రచన నచ్చిందని మీలాంటి రసికులు పదిమంది అనడం కంటె రచయితకి గొప్ప సంగతి ఏముంటుంది?
మీరు ప్రచురణకి స్వీకరించడం మిథునం కి జరుగనున్న సన్మానంగా భావిస్తున్నాను.
బాపు గారు కేరళ నించి మద్రాసు వచ్చి రెండు రోజులు అయింది. వారి పనులు ఏమిటో తెలుసుకుని కథకి 3 బొమ్మలు అడుగుతాను. ఏ మాత్రం వీలున్నా వారు కాదనరు.
మీరు Phone చేసినప్పుడు – ఏం మాట్లాడాలో తోచక అలా జరిగింది – ఎవరితోనూ మాట్లాడటం రాదు – మీలాంటి వాళ్లతో మాట్లాడుతూంటా!

ధన్యవాదాలతో
సెలవు

మీ
శ్రీరమణ


10-11-2006

రచన ప్రారంభించి పదివత్సరాలు పూర్తయిందంటే
ఆశ్చర్యంగా వున్నది. ఎంత వేగంగా గడుస్తున్నాయి రోజులు
విశాఖపట్నం లో (ట్రేడింగ్ కార్పొరేషన్ లో వున్నమంచి
ఉద్యోగం వదిలి పత్రి) క (ఇందులో లున్నా సాంకేతి
పత్రిక) పెట్టడం మంచిది కాదని (సాయమే నిలుస్తావా
పరిచయిన వారి లూ నేను కప్పిన! కొన్ని కష్టాలు పడ్డాను.
చివరికి నిలబడ్డాను. కొన్ని పత్రికలే నిలదొక్కుకోలే
కొత్త పొందుతున్న రోజుల్లో... పదిహేను సుదీర్ఘమైన
సంవత్సరాలు...! నాకెంతో కలలా అనిపిస్తోంది —

P.T.O


अन्तर्देशीय पत्र कार्ड
INLAND LETTER CARD

ఎడిటర్
రచన
1-9-286/3 విద్యానగర్
(నియర్) రాంనగర్ గుండు,
హైదరాబాద్ पिन PIN 500044

గమనిక : ఆంగ్లంలో రాయబడిన భాగాలను తెలుగక్షరాలలో రాయడం జరిగింది.
సౌజన్యం : ఇండియా పోస్ట్

तीसरा मोड़ THIRD FOLD — प्र.मु. / S.P.P.

इस पत्र के अन्दर कुछ न रखें NO ENCLOSURES ALLOWED
पते में पिन कोड लिखें WRITE PIN CODE IN ADDRESS
प्रेषक का नाम और पता :— SENDER'S NAME AND ADDRESS :—

యండమూరి వీరేంద్రనాథ్
[illegible] హైదరాబాద్
पिन PIN 500034

"నీ కోరిక భగవంతుడు వెంటనే
విన్నాడా ఉంటే—
తనమీద నీకు నమ్మకం పెంచాలని
అనుకుంటున్నాడు.
ఆలస్యం చేస్తున్నాడా ఉంటే
నీ మీద నమ్మకం ఉన్నదన్న
మాట.
— యండమూరి
వీరేంద్రనాథ్.
కాకినాడ.

*(మీ ఈ ఉత్తరం అకస్మాత్తుగా అందినప్పుడు చాలా ఆశ్చర్యపోయేను. ఇంగ్లీషులో అంటుంటారే 'యు హిట్ మి బిలో ది బెల్ట్' అని... అప్పటికి పదేళ్ల క్రితం తగిలిన అలాంటి దారుణమైన కమురు దెబ్బ నుంచి అప్పుడప్పుడే కొంచెం కొంచెంగా కోలుకుంటున్న రోజులవి. ఆ సమయంలో 'నా కొకటి అనిపిస్తోంది' అంటూ మీరు రాసిన నాలుగు మాటల ప్రభావం నా మీద బాగా పనిచేసిందనే చెప్పుకోవాలి... తప్పదు! ఆ మీ మాటలకు పదేళ్ల వయసొచ్చినా 'రచన' రజతోత్సవం జరుపుకోబోతున్న ఈ సమయంలో వాటిని గుర్తుచేసుకోవాలనిపించడమే అందుకు తార్కాణం!*
*– శాయి)*



యానాం,
19-1-95

'రచన' సంపాదకులకు,

నమస్తే. జనవరి సంచిక చూసి ఆవేదనతో ఈ ఉత్తరం. '95 ప్రారంభంలో వెలువడిన ఈ సంచిక భావదారిద్ర్యంతో ఎంగిలి మెతుకులతో కడుపునింపుకుని కనిపించింది. జూదంలో సర్వం కోల్పోయిన స్థితి చూశాను. వచ్చే సంచిక నుంచి వరుసగా కృష్ణాపత్రిక, వివేకవర్ధని, ఢంకా, తెలుగు స్వతంత్రల పునర్ముద్రణాలతో ఆయా సంపాదకులకు అంకితాలతో వెలువడి ఈనాటి పాఠకులకు ఆనాటి ఆలోచనలు తెలియజెప్పేలా తయారు చేసి ఆంధ్రదేశం పైకి దాడికి ప్రయత్నిస్తున్నట్లుగా కనిపిస్తుంది. వేగం పుంజుకున్న కాలంలో కవి సమయం ఈనాటిది కావాలి. రక్త మాంసాలతో పరిపుష్టిగా నిండుగా దర్జాగా లేక ప్రామాణికతలతో ఒక 'రచన'లా ఉండాలి. పత్రికకు సలహాదార్లు ఎందరుంటే మాత్రం సరిపోదు.

జవసత్త్వాలు ఉడిగిపోయి డీలాపడిపోవడం కంటే పరువుగా పత్రిక మూసినా ఆ యశస్సులతో కలకాలం బతికి ఉంటది. వీక్లీ సైజుకి రు 9/-లు ధర నిర్ణయించు పాఠకుల అమాయకులను కోరడం నిజంగా దారుణం. వచ్చే ఈ ఉత్తరం లక్షల సంఖ్యల్లో వచ్చే నిరసన లేఖల్లో ఒకటి అని నమ్ముతున్నాను. 'రచన'లో మాకు తెలియని గందరగోళం, అమ్ముడుపోవడం లాంటివేవో జరిగి వుంటుందని అనుమానిస్తూ '94 డిసెంబరు వరకు 'రచన' అభిమాని

( డి. దేవదానం రాజు )
యానాం

(రెండు నెలలు తక్కువగా ఇరవై రెండేళ్ల వయసున్న ఈ మీ ఉత్తరం తప్ప మీరనుకున్నట్లు ఆ రోజుల్లో 'నిరసన' లేఖలేవీ రాలేదని చెప్పడానికి విచారిస్తున్నాము. అప్పటినుంచీ ఇప్పటిదాకా 'ఎంగిలి మెతుకుల'తో కడుపు నింపుకుంటూ, ఎందరో మహానుభావులను స్మరించుకుంటూ, 'అంకితా'లిస్తూ వస్తున్నాము. అన్నట్లు వాల్మీకి శబరి ఉదంతంలో 'ఎంగిలి'కి కావ్యగౌరవాన్ని కలిగించిన విషయం అందరికీ విదితమే!

మీ అభిప్రాయాలను, 'ఆవేదన'ను సముచితరీతిని స్వీకరించామని చెప్పడాని దృష్టాంతం ఇన్నేళ్లుగా ఈ మీ ఉత్తరం మా దగ్గిర జాగ్రత్తగా ఉండడమే!




ఈ సందర్భంలో 'రచన' ప్రారంభ సంచికలో ప్రచురితమైన కార్టూనిస్టు 'బాబు' కార్టూన్‌తో పాటుగా ఈ క్రింది ఉత్తరమూ గుర్తొస్తున్నది.

"మీ నిర్ణయం చాలా ఉదాత్తంగా ఉంది. మీ ఉత్తరంలో చాలా సింపిల్‌గా రాసిన అక్షరాల మధ్య నుంచి చాలా అందమైన భావన, చైతన్యవంతం కాబోతున్న ఆవేదన కనబడ్డాయి. చాలా మంచి పనులకు చాలామంది అనుకున్నట్లు 'డబ్బు' మాత్రమే పెట్టుబడి కాదు. మీరనుకుంటున్నట్లు చిత్తశుద్ధి, నిజాయితీ, పరస్పర అవగాహన, సహకారం – ఇవి చాలా అరుదైన రిజల్ట్ ఓరియంటెడ్ పెట్టుబడి. 'ఇగో' క్లాషస్ కార్యనిర్వాహకవర్గం మధ్యలో నాగుపాముల్లా తలఎత్తనంత కాలం ఇంత గొప్ప ప్రాజెక్ట్ తప్పకుండా సక్సెస్ అవుతుంది... అవ్వాలి!

– జలంధర (మద్రాసు)"

న్యూస్‌ప్రింట్ సంక్షోభం వంటి అనేకానేక కారణాలతో పాటు ఆధునిక తెలుగు పత్రికలకు ఒరవడి దిద్దిన 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సారథులను స్మరించుకోవడం గౌరవప్రదమైన విషయం అన్నది మా నమ్మిక కాబట్టి ఆ సంచిక అలా వెలువరించడమైనది.

ఆ సంచిక గురించి 'చక్కనమ్మ చిక్కినా అందమే!' అని ఒక పాఠకురాలు ఫిబ్రవరి '95 సంచికలో రాశారు. కానీ మే '95 నుంచే మరలా పుంజుకోవడం జరిగింది.

బాపుగారు మీకు రాసిన ఉత్తరం ప్రచురణార్థం పంపినప్పుడు, 1995 నాటి మీ భావజాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రక్కన పెట్టడం జరిగింది.

కానీ 5-5-16 నాటి మీ ఉత్తరాన్ని దృష్టిలో ఉంచు



నమస్తే.

5.5.16
( దాట్ల దేవదానం రాజు )
94401 05987

కుని, ఈ సంచికలో బాపుగారి నుంచి మీరందుకున్న ఉత్తరాన్ని ప్రచురిస్తున్నాము. ఆ ఉత్తరం మీ కథాసంపుటి గురించి అయితే, మీరు పంపిన కవర్ పేజీ దీర్ఘ కవితకు సంబంధించినది. – సం॥)

## సాయినాథ్ బాపు


శ్రీరామ

సాయినాథ్

మీరు దయతో పంపిన పుస్తకం అందింది. అసామాన్యమైనవీ అయిన వంశీ [illegible] కథలు చదివే సదవకాశం నాకు కల్పించినందుకు మీకు ఎంతైనా కృతజ్ఞుణ్ణి.

శ్రీ సీతారాములు మీకూ మీ కుటుంబానికి సదా ఆరోగ్యం ఆనందం ప్రసాదించి దయ చూపాలి

ప్రణామాలు

బాపు
6.12.12




స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యడ్లపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020

100 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) : NOV, 2016 : RNI NO. APTEL/2001/4453 : Postal Regn. No. H/SE-745/2015-2017
DATE OF PUBLICATION : 27-10-2016 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month




సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!

ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరింకెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక(1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం నాలుగు వందల పేజీలలో చూపించబూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటున్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలుంటాయి – ఆ నేపథ్య వివరణతో.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి. అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ! శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయ్యే అవకాశం మెండుగా ఉంది,

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

ఈ సంపుటి మామూలు పత్రికగా కాకుండా ప్రత్యేకంగా పుస్తక రూపంలో 'మంచి కాగితం'తో వెలువడుతుంది. ఇప్పటి ఉజ్జాయింపు అంచనా ప్రకారం ఈ సంపుటి 1/4 డెమి సైజులో 400 వందల పేజీలకు తగ్గదనుకుంటున్నాము.

ఖర్చు మూడు లక్షల పైమాటే!

'రచన'ను ఇన్నేళ్లుగా అక్కున చేర్చుకుని నిలబెట్టిన వారు రచనాభిమానులైన పాఠకులేనన్నది నిర్వివాదాంశం! అందుకే వారిని కూడా తప్పకుండా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం కలిగింది. ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్నాము.

1, 5, 10, 15, 20 సంఖ్యలలో ఒకదానిని నూటపదహారు రూపాయలకు ముందు చేర్చి ఈ క్రతువులో భాగస్వామ్యం పొందవచ్చును. రచనాభిమానులు పెద్ద మనసుతో వితరణ చూపి ఈ సంపుటిని సొంతం చేసుకోగలరనే ఆశాభావం! ఆ విధంగా ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో రచనాభిమానులు సైతం పాలు పంచుకోవచ్చును.

మీరందించబోయే పౌష్టికాహారం మాకు డిసెంబరు, 15 లోపల అందితే చాలు!

విదేశాల్లో ఉన్న రచనాభిమానులకు వారి ఇండియా చిరునామాకి మాత్రమే ఈ సంపుటి పంపగలము.కొత్త పంటలు చేతికొచ్చే సంక్రాంతికి ఈ పుస్తక పంట కూడా మీ కరకమలాలను అలంకరించగలదనుకుంటున్నాము.

పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మావంతు!
ఒక పత్రిక రజతోత్సవ సంచిక ఇలా కూడా
ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!
'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో
భాగస్వామ్యం కోసం మీరు పంపదలచిన విరాళాలు మల్టిసిటీ
చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా 'రచన' పేరిట పంపగలరు.